# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

టెలిఫోన్ నెంబర్: 011-23005700; ఫాక్స్ : 011-23005787

తేదీ: జనవరి 15, 2014

## బీజేపి జాతీయ సంవాద్ధాత, ఎం.పి. శ్రీ ప్రకాష్ జావదేకర్ గారి పత్రికా ప్రకటన

*ఇ.పి.ఎస్.* 95 *(ఇ.పి.ఎస్. పెన్షన్) క్రింద ప్రభుత్వం దేశంలో కార్మికులకు నెలసరి కనీసం రూ. 1000* పించను *నామమాత్రంగా చెల్లించాలని ప్రతిపాదించినది, దానికి బదులుగా నెలసరి రూ. 3000* పించనును *ప్రకటించాలని బీజేపి డిమాండు చేస్తున్నది, లేకుంటే అది కార్మికులకు అన్యాయం చేసినట్టే అవుతుంది.* ప్రభుత్వం ఈ పథకం క్రింద కనీసం రూ. 1000 పించను రూపంలో చెల్లించాలని ఆలోచిస్తున్నదని వచ్చిన వార్తల నేపథ్యంలో బీజేపి ఈ డిమాండును చేస్తున్నది. అది చాలాతక్కువ, ఆలస్యంగా వస్తున్నది కూడా, అని బీజేపి దుయ్యబట్టింది. ఈ పథకం క్రింద 41 లక్షల మంది పించను దార్లకు, ఈ పథకానికి నెలసరి చెల్లింపులు చేస్తున్న 50 మిలియన్ల కార్మికులకు అందుబాటులోకి వచ్చే ఈ పించను పెంచెందుకు బీజేపి చాలా కాలంగా ప్రచారం చేస్తున్నది.

శ్రీ ప్రకాష్ జావదేకర్ గారు రాజ్య సభ పెటిషన్ల కమిటీకి సమర్పించిన విన్నపంలో కనీస పించనును నేలకు రూ. 3000కు పెంచాలని, దానిని ధరల పెరుగుదలకు అనుగుణంగా పెంచాలని కోరారు. పెటిషన్ల కమిటీ అన్నీ డిమాండ్లను ఆమోదించి, ఈ కోరికలను మన్నించాలని, ఇంకా ఆ పథకాన్ని మెరుగుపరచాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. పెటిషన్ల కమిటీనివేదికను వర్షాకాల సమావేశాల్లో పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఏకగ్రీవంగా ఆమోదించిన ఈ నివేదికను ఆమోదించడం పోయి, ప్రభుత్వం కార్మిక మంత్రిత్వ శాఖ ప్రతిపాదించిన పురాతన నివేదికను పరిశీలిస్తున్నది.

దాదాపు 5 కోట్ల కంటే ఎక్కువ మంది కార్మికులు నెలసరి జీతంలో 8.33% ప్రావిడెంటు ఫండు కోసం ఈ పథకానికి చెల్లిస్తున్నారు. ముందుచూపుతో కూడబెట్టే ఈ పథకానికి ప్రభుత్వం 1.16% జోడిస్తుంది. ప్రభుత్వ

చెల్లింపు చాలా తక్కువగా ఉండడంతో 41 లక్షల పించను దారుల్లో 30 లక్షల మందికి నేలకు రూ. 1000 కంటే తక్కువ పించను దొరకుతున్నది. వీరిలో 20 లక్షల మందికంటే ఎక్కువ పించను దారులకు నేలకు రూ. 500 కంటే తక్కువ పించను అందుతున్నది. ప్రభుత్వ సహాయాన్ని ఇప్పుడు 1.16% నుండి 1.79% కు పెంచాలని యోచిస్తున్నది. ప్రభుత్వ సహాయంను 8.33% శాతంకు పెంచాలని, తద్వారా కనీస పించను రూ. 3000 ఉండాలని, దానిని ధరల పెరుగుదల కనుగుణంగా పెంచాలని, బీజేపి డిమాండు చేస్తున్నది.

యు.పి.ఎ. ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రభుత్వంగా పరిణమించింది. కాంట్రాక్టు కార్మిక విధానం ద్వారా కార్మిక దోపిడీని కొనసాగిస్తూ, అటువంటి విధానం కోకొల్లలుగా పెరిగేందుకు దోహదపడుతున్నది. బీజేపి కార్మికవర్గానికి ఉద్యోగం-వేతనం-సాంఘిక భద్రతల కలయిక రూపంలో క్రొత్త పధకాన్ని తేవడానికి కట్టుబడి ఉన్నది.

**(ఇంజినీర్ అరుణ్ కుమార్ జైన్)**

*ఆఫీసు సెక్రటరి*